



ఆలయాల్లో ముక్కోటి సందడి

భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

- ఆలయాలకు పోటెత్తిన భక్తజనం
- ప్రత్యేక పూజలు, అభిషేకాలు

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుంచే ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ముక్కోటి వేడుకల నేపథ్యంలో ఆలయాలను పచ్చటితోరణాలు, పుష్పాలతో అలంకరించారు. భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఆలయ నిర్వాహకులు, కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అర్చకులు భక్తులకు దైవ దర్శనం కల్పించి, ప్రసాద వితరణ చేశారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.



వికారాబాద్ పట్టణంలోని వేంకటేశ్వరాలయంలో భక్తులు



పరిగిలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు



తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తదితరులు



ఎదులాబాద్‌లోని గోదాసమేత మన్నారు రంగనాయకస్వామి ఆలయంలో స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకులు



నవీన్ మిట్టల్ దంపతులకు చీర్యాల్ లక్ష్మీ నరసింహస్వామివారి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ

కుష్ఠు నిర్మూలనకు చర్యలు

- జిల్లా వైద్యాధికారి వెంకటరవణ



మాట్లాడుతున్న డీఎం అండ్ హెచ్‌వో వెంకటరవణ

వికారాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): 2027 నాటికి దేశంలో పూర్తిగా లెప్రసీ(కుష్ఠు)ని నిర్మూలించడమే ప్రభుత్వ ఉద్దేశమని, ఆ దిశగా చర్యలు తీసుకుంటోందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకటరవణ అన్నారు. శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో పీహెచ్‌సీ కేంద్రాల లెప్రసీ నోడల్ ఆఫీసర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు లెప్రసీ కేసులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు నూతనంగా ప్రవేశ పెట్టిన పోర్టల్ గురించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెప్రసీ కేసులు జీరో స్థాయికి తేవడానికి వైద్యారోగ్య శాఖ కృషి చేస్తుందన్నారు. నికుష్ట్ పోర్టల్ ద్వారా కుష్ఠు వ్యాధిగ్రస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లయితే.. గ్రామ నుంచి జిల్లా, రాష్ట్ర, దేశంలోని పేషెంట్ల వివరాలు అందుబాటులో ఉంటాయని, కేసుల సంఖ్యను బట్టి ఎప్పటికప్పుడు ప్రణాళికలు రచించుకునే విధంగా పోర్టల్ ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా లెప్రసీ నియంత్రణాధికారి డాక్టర్ రవీంద్రయాదవ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జీవరాజ్, డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, అన్ని ఆరోగ్య కేంద్రాల లెప్రసీ నోడల్ ఆఫీసర్లు, డీఈవో తదితరులు పాల్గొన్నారు.


హెచ్ఎంపీవీతో శ్వాస సంబంధ సమస్యలు

హెచ్ఎంపీవీతో శ్వాస సంబంధ సమస్యలు వస్తాయని డీఎంహెచ్‌వో వెంకటరవణ తెలిపారు. శుక్రవారం జూమ్ మీటింగ్ నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు వేయించాలని, గర్భిణీలకు అందించే సేవలు, సూచనలు తెలియజేశారు. అసంక్రామిక వ్యాధులైన మధుమేహం, అధిక రక్తపోటు ఇతర జీవన శైలి వ్యాధుల గురించి వివరించారు. ఎవరికైనా హెచ్ఎంపీవీ లక్షణాలు కన్పిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. వారి కోసం తాండూరులో 20 పడకలు, వికారాబాద్‌లో 10 పడకల ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేశామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైరల్ టెస్టింగ్ కిట్లను, సరిపడా మాస్కులను, యాంటీ వైరల్ మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పీహెచ్‌సీల్లో ఉన్న ఆక్సిజన్ సిలిండర్లను పరిశీలించి సిద్ధం చేసుకోవాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీంద్రయాదవ్, డాక్టర్ జీవరాజు, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి నిరోషా, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి బుచ్చిబాబు, అధికారులు ప్రవీణ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

హస్తవ్యస్తం!

మారని కాంగ్రెస్ నేతల తీరు

- అధికార పార్టీ నాయకుల మధ్య కుదరని సయోధ్య
- ఇంకా పూర్తికాని ఇందిరమ్మ కమిటీల నియామకం
- ఇళ్ల మంజూరు సంక్రాంతిలోపు సాధ్యమేనా?
- ఉమ్మడి జిల్లాలో లబ్ధిదారుల ఎదురుచూపు



ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్దిదారులకు ఎదురుచూపులు తప్పేలా లేవు. కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న గందరగోళంతో ఈ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని సర్కార్ నిర్ణయించింది. కానీ జిల్లా నాయకుల మధ్య సయోధ్య కుదరక కమిటీల ఏర్పాటులో జాప్యం జరుగుతోంది. దీంతో సంక్రాంతి పండగ వరకు ఇళ్లు వస్తాయని ఆశపడిన పేదలకు నిరాశే మిగిలింది.

6

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. ఆ పార్టీ నేతల మధ్య సయోధ్య కుదరడం లేదు. నాయకుల మధ్య రోజు రోజుకూ విభేదాలు భగ్గుమంటున్నాయి. ప్రజా ప్రతినిధులు, నేతల పనితీరుపై ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "నేను మారానని.. ఇక నుంచి అందరూ మారి బుద్ధిగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని" హితబోధ చేశారు. అయినా.. నేతల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. ఇందిరమ్మ గృహాలకు సంబంధించి గత ఏడాది నవంబరు 6న లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించి, 15-20వ తేదీ వరకు జాబితాను ఖరారు చేసి, ఇళ్లను మంజూరు

మిగతా 7వ పేజీలో...

నేతల మధ్య కొరవడిన సయోధ్య..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అధికార పార్టీ నేతల మధ్య సయోధ్య కొరవడింది. దీంతో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఎంపిక ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యే లేరు. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన నేతలే ఇన్‌చార్జులుగా కొనసాగుతున్నారు. నియోజకవర్గ బాధ్యతలు వారే చూసుకుంటున్నారు. రంగారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలు నెలకొన్నాయి. నేతల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతోనే ఏ కార్యక్రమాలు కూడా ఆశించిన రీతిలో ముందుకుసాగడం లేదు. దీంతో ప్రభుత్వ పథకాలు ఆశించిన తీరులో ముందుకు సాగటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.



సమావేశంలో కలెక్టర్ ప్రతీక్ జైన్

పథకాల అమలుపై సీఎం సమావేశం

- పాల్గొన్న కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు

వికారాబాద్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకంపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ పథకాల అమలుపై గ్రామాల్లో గ్రామ సభలు, మునిసిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులు పంట వేసినా.. వేయకున్నా వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలని, వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ, మునిసిపాలిటీల రికార్డులను క్రోడీకరించుకోవాలని, గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్ర స్థాయిలో ధ్రువీకరించుకోవాలని సీఎం వారికి సూచించారు. సమావేశంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీ ఫైనల్స్

7

ఇంటికి పోదాం చలో చలో..

- సంక్రాంతి సెలవులకు విద్యార్థుల ఇంటిబాట
- నేటి నుంచి వారం రోజుల పాటు హాలీడేస్

సంక్రాంతి సందర్భంగా విద్యాలయాలకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ఈనెల 11 నుంచి 17వరకు పాఠశాలలకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించింది. దాంతో శుక్రవారం విద్యార్థులు ఇంటిబాట పట్టారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లేందుకు విద్యాలయాలకు వచ్చారు. తాండూరు బస్టాండ్‌కు విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. తాండూరు డివిజన్‌లోని తాండూరు పట్టణంతో పాటు జిన్‌గుర్తి, మారేపల్లి, హైదరాబాద్ రోడ్డు మార్గం, ఎల్మకన్నె శివారులో, బషీరాబాద్, యాలాలలో ఉన్న కస్తూర్బా, గురుకులాలు, మైనార్టీ గురుకులాల విద్యార్థులు లగేజీలతో ఇళ్లకు బయలుదేరారు.

తాండూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి)



ఉత్సాహంగా 3కే రన్

వికారాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆరోగ్యం, శారీరక ధారుడ్యంపై దృష్టి పెట్టి, స్వామి వివేకానంద సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాల్లో భాగంగా యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నెపల్లిలో 3కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వరకు రన్ సాగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి అవార్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఉజ్వల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సేవలపై అభిప్రాయాలు తెలియజేయాలి

ప్రతీ పోలీస్ స్టేషన్‌లో 'క్యూఆర్ కోడ్'

ఎస్పీ నారాయణరెడ్డి




వికారాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పోలీస్ శాఖ సేవలపై క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు అభిప్రాయాలు తెలియజేయాలని ఎస్పీ నారాయణరెడ్డి ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ తెలంగాణ పోలీసుల సేవలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడానికి నూతనంగా ప్రవేశ పెట్టిన క్యూఆర్ కోడ్ పోస్టర్(సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్)ను వినియోగించుకొని జిల్లా ప్రజలు పోలీసు సేవలపై అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. కాగా, ఈ క్యూఆర్ కోడ్ పోస్టర్లను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాల్లో, డీఎస్పీ ఆఫీసుతో పాటు ఎస్పీ ఆఫీస్‌లో, సోషల్‌మీడియాలో కూడా అందుబాటులో ఉంచినట్లు వివరించారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్యూఆర్‌కోడ్ పైన స్కాన్ చేసి వచ్చిన లింక్‌ను తెరిచి తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఎస్పీ కోరారు.

దుద్యాల పోలీస్‌స్టేషన్ తనిఖీ

దుద్యాల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): దుద్యాలలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ నారాయణరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై భరత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.





ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్కై మాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మికళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | మరియు మీ అభిమాన థియేటర్లలో



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్కై మాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మికళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | మరియు మీ అభిమాన థియేటర్లలో

గ్రామాల అభివృద్ధికి కృషి

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట, జనవరి 10(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి శాయిశక్తులా కృషి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం నవాబుపేట మండలం తిమ్మారెడ్డిపల్లిలో రూ.40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయమని తెలిపారు. నవాబుపేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. మాజీ సర్పంచ్ పద్మ వెంకట్‌రెడ్డి, డీఈ మాధవరెడ్డి, ఎంపీడీవో అనురాధ, మార్కెట్ కమిటీ చైర్మన్ గీత రాథోడ్‌సింగ్, వైస్ చైర్మన్ బలవంత్‌రెడ్డి, డైరెక్టర్లు నర్సింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎక్బాల్, కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

ఘట్‌కేసర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టీపీసీ చౌరస్తా నుంచి ఆర్జీకే కాలనీ చౌరస్తా వరకు శుక్రవారం రూ.30లక్షల మున్సిపాలిటీ నిధులు, రూ.30లక్షల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ మొత్తం రూ.60లక్షలతో చేపట్టిన బీటీ రెండోదశ పనులను ఆయన పరిశీలించారు. రూ.60లక్షలతో నిర్మిస్తున్న ఈరోడ్డు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ చైతన్య సంపత్, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించిన కౌన్సిలర్లు

కీసర, జనవరి10(ఆంధ్రజ్యోతి): దమ్మాయిగూడ మున్సిపల్ సమావేశాన్ని కౌన్సిలర్లు బహిష్కరించారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గతేడాది అక్టోబరులో జరిగిన సాధారణ సమావేశంలో 1వ వార్డు నుంచి 18వ వార్డు వరకు వార్డుకు రూ.30లక్షల చొప్పున అభివృద్ధి పనులు చేయుటకు గానూ రూ.5.4 కోట్లకు తీర్మానం చేశారు. శుక్రవారం సమావేశం ప్రారంభం కాగానే కమిషనర్ గతంలో చేసిన తీర్మానం మేరకు చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు కేటాయించేందుకు నిధులు లేవని, పనులు చేయలేమని తెలిపారు. అదేవిధంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 5 గ్రామపంచాయతీలు విలీనం అయ్యాయని, గ్రామాల్లో పనులు చేసేందుకు నిధులు అవసరం ఉన్నందున ప్రస్తుతం అభివృద్ధి పనులు చేపట్టలేమని చైర్‌పర్సన్ తెలిపారు. దాంతో విలీనమైన గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసేందుకు నిధులు ఉన్నాయి కానీ, తీర్మానం చేసిన పనులకు నిధులు లేవా? అని ఆగ్రహం వ్యక్తంచేసిన కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించారు.

రూ.32 కోట్లతో శాశ్వత తాగునీటి పనులు

● మునిసిపల్ డీఈఈ రాకేష్‌రెడ్డి

పరిగి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): అమృత్-2 కింద రూ.32 కోట్ల నిధులతో శాశ్వత మంచినీటి పథకాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని మునిసిపల్ డీఈఈ రాకేష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పరిగి మునిసిపల్ పరిధిలోని 5వ వార్డులోని తిరుమల రెసిడెన్సీలో జరుగుతున్న ట్యాంకు నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పరిగి మునిసిపాలిటీలో రూ.15.50 కోట్లు, వికారాబాద్‌లో రూ.12కోట్లు, కొడంగల్‌కు రూ.4.5కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని, ఆయా మునిసిపాలిటీల్లో పనులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఒక్క పరిగి మునిసిపల్‌లోనే నాలుగు వాటర్ ట్యాంకుల నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. వాటితో పాటు కొత్తకాలనీల్లో పైపులైన్లు, పాతపైపులు పాడైన ప్రాంతాల్లో పైపులైన్ నిర్మాణంతోపాటు నల్లా కనెక్షన్‌లు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

అర్హులందరికీ ఎలక్ట్రిక్ స్కూటీలు ఇవ్వాలి

దౌల్తాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం ఎలక్ట్రిక్ స్కూటీలను ఇవ్వాలని దివ్యాంగులు కోరారు. శుక్రవారం కొడంగల్‌లోని కడా కార్యాలయంలో ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. అదేవిధంగా ప్రతీ మండలానికి దివ్యాంగుల కోసం భవనాలను మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో త్వరలోనే శిబిరం నిర్వహించి అర్హులైన గుర్తించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మద్దూర్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాల దివ్యాంగులు తిమ్మారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వికారాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానిసకి ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వానికి ఎంతగానో ఉపయోగపడుతాయని మునిసిపల్ చైర్‌పర్సన్ మంజులా రమేష్ అన్నారు. శుక్రవారం బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న డిస్ట్రిక్ట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, మెమొంటోలు, మెడల్స్ అందజేశారు. విజజేతలుగా నిలిచిన టీమ్‌లకు చైర్‌పర్సన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం రంగారెడ్డి జిల్లా యువజన అధికారి అంజయ్య, అండర్-10 క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటల పరిశీలన

దుద్యాల/బొంరాస్‌పేట్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): దుద్యాల మండలంలోని ఈర్లపల్లి, బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్ల, నాందర్‌పూర్, బాపల్లి తండా, రేగడిమైలారం తదితర గ్రామాల రైతులు ఆయిల్ పామ్ తోటలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తోటల పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులు నారాయణపేట జిల్లాలోని మరికల్, జిన్నారం గ్రామాల్లో గత ఐదు సంవత్సరాలుగా సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో జ్యోతి, రైతులు రవినాయక్, పెంటప్ప, రామునాయక్, విఠల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని ఆందోళన

తాండూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): డిమాండ్‌లను నెరవేర్చాలని కోరుతూ ఆశా వర్కర్స్ యూనియన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్‌లు నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రూ.18వేల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఏఎన్ఎం పోస్టులలో ప్రమోషన్ కల్పించాలని, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌఖ్యం వర్తింప చేయాలన్నారు.

పరిగి : ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ, సీఐటీయూ ఆధ్వర్యంలో పరిగిలోని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి నివాసం ఎదుట ధర్నా నిర్వహించారు.

పరిగిలో రూ.41 కోట్లతో అభివృద్ధి పనులు

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్‌కృష్ణప్రసాద్

పరిగి,జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పరిగిలోని ఐదవవార్డులో కొడంగల్ చౌరస్తా నుంచి వెంకటేశ్వరదేవాలయం, ఇతర ప్రాంతాలకు రూ.2 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్ తెలిపారు. శుక్రవారం పరిగిలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడారు. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కృషితో పరిగి పట్టణ అభివృద్ధికి రూ.41 కోట్ల నిధులు వచ్చాయని తెలిపారు. మొదటగా రెండు కోట్లతో వెంకటేశ్వదేవాలయం వరకు రోడ్లు, సీసీ ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. పరిగిలోని శాశ్వత తాగునీటి సమస్య తీర్చడానికి రూ.16 కోట్లు ఖర్చు చేయడం జరగుతుందన్నారు. పరిగి-షాద్‌నగర్, పరిగి-వికారాబాద్‌ల వరకు నాలుగు లైన్‌ల రోడ్ల నిర్మాణాల కోసం సీఎంను ఒప్పించి రూ.340 కోట్ల మంజూరి చేయించారని చెప్పారు. గడిసింగాపూర్ నుంచి రంగారెడ్డిపల్లి వరకు రూ.100 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు టెండర్ పిలువడం జరిగిందని తెలిపారు.




హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్ పోటీలో ముగ్గులు వేస్తున్న మహిళలు



పోటీలో పాల్గొన్న మహిళలతో సినీనటి వైష్ణవీ చైతన్య

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ రాష్ట్ర స్థాయి ముత్యాల ముగ్గుల పోటీ ఫైనల్స్



ముగ్గు వేస్తున్న సినీ నటి వైష్ణవి చైతన్య

ముత్యాల ముగ్గులు నేలమ్మను పలకరించాయి. చుక్కలతో వేసిన రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలు.. చెరుకుగడలు.. పిండి వంటల అలంకరణలతో సంక్రాంతి శోభను ముందే తెచ్చాయి. ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫైనల్స్ పోటీలు హైదరాబాద్‌లోని సనత్‌నగర్ జీహెచ్‌ఎంసీ మున్సిపల్ గ్రౌండ్‌లో ఉల్లాసంగా.. ఉత్సాహంగా శుక్రవారం జరిగాయి. విజేతలకు ముఖ్య అతిథులు సినీనటి వైష్ణవీచైతన్య, సినీనటుడు వడ్లమాని సాయి శ్రీనివాస్ బహుమతులను అందజేశారు.





పోటీలో రంగవల్లులు వేస్తున్న మహిళలు



ముగ్గు వేస్తున్న మహిళ



బహుమతుల ప్రదానోత్సవంలో మాట్లాడుతున్న సినీ నటుడు వడ్లమాని సాయి శ్రీనివాస్, చిత్రంలో న్యాయ నిర్ణేతలు పి. రజని, డాక్టర్ పి. శ్రీలక్ష్మి, నటి వైష్ణవీ చైతన్య, సంతూర్ హైదరాబాద్ ఏరియా మేనేజర్ సంజీవ్ మోదీ, ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ ఇన్‌చార్జి కృష్ణప్రసాద్

ప్లాట్ల కేటాయింపు

యాచారం , జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీకి భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద, నానక్‌నగర్, మేడి పల్లి, తాటిపర్తి గ్రామాల పరిధిలోని రైతులకు ప్లాట్ల కేటాయింపు జాబితాను శుక్రవారం ఆయా పంచాయతీల్లో నోటీసు బోర్డులపై ప్రదర్శించారు. అందులోని పేర్లను రైతులు చెక్ చేసుకున్నారు. అన్ని పంచాయతీల నోటీసు బోర్డులపై ప్లాట్ల కేటాయింపు జాబితాను ఉంచినట్లు ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి తెలిపారు. వాటిపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. దరఖాస్తులు పరిశీలించిన అనంతరం లబ్ధిదారులకు ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి అందించడం జరుగుతుందని ఆర్డీవో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మా భూములివ్వం

ఆదిభట్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫ్యూచర్ సిటీ వరకు ఏర్పాటు చేసే గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు కోసం భూములు ఇవ్వబోమని ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్‌లో రైతులు తేల్చి చెప్పారు. శుక్రవారం కొంగరకలాన్‌లో రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, భూసేకరణ అధికారులు వినయ్‌కుమార్, తారకేశ్వర్‌రెడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... కొంగరకలాన్, ఫిరోజ్‌గూడ రెవెన్యూ పరిధిలో 61 ఎకరాల భూసేకరణకు ఇప్పటికే ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఇక్కడి భూములు కోట్ల రూపాయలు పలుకుతుంటే.. లక్షల్లో పరిహారం ఇవ్వడం తగదన్నారు. పట్టా భూముల జోలికి వస్తే ప్రాణాలు తీసుకోవడానికైనా వెనకాడమంటూ రైతులు హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులు ఇచ్చిన వినతులను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ పుష్పలత, కొంగరకలాన్ రైతులు పాల్గొన్నారు.

ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి

వికారాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : భూ సమస్యపై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన మహిళను దూషించిన ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి వై. గీత మహేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం వికారాబాద్ క్లబ్‌లో దళిత సంఘాల నాయకులు, బాధితులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వరమ్మకు న్యాయం చేయాలని, ప్రత్యర్థుల నుంచి ఆమెకు రక్షణ కల్పించాలన్నారు. లేదంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అనసూయ, మల్కయ్య, మహిపాల్, మహేందర్, మల్లేశ్, రాములు, గోపాల్, ప్రభాస్ పాల్గొన్నారు.

పకడ్బందీగా దర్గా ఉత్సవాలు

» శంషాబాద్ డీసీపీ రాజేష్



జేపీ దర్గా పరిసరాలను పరిశీలిస్తున్న డీసీపీ రాజేష్

కొత్తూర్, జనవరి10 (ఆంధ్రజ్యోతి) : హజ్రత్ జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని శంషాబాద్ డీసీపీ రాజేష్ స్థానిక వక్ఫ్‌బోర్డు అధికారులకు సూచించారు. ఈనెల 16నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం దర్గా పరిసరాలను డీసీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ తేదీన గంధోత్సవానికి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దర్గా ఆవరణలో బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూ పద్ధతిలో భక్తులకు దర్గా దర్శనం కల్పించాలన్నారు. పోలీసులు సూచించిన స్థలాల్లోనే వాహనాలు పార్కింగ్ చేసేలా చూడాలన్నారు. దర్గా పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు, ఎస్‌ఐలు శ్రీనివాస్, మురళీగౌడ్, దర్గా సూపరింటెండెంట్ సత్తార్ పాల్గొన్నారు.

హస్తవ్యస్తం!

(ఐదో పేజీ తరువాయి)

చేస్తామని ప్రభుత్వం పలుమార్లు ప్రకటించింది. కానీ అడుగు ముందుకు పడటం లేదు. ఈ పథకం కింద తొలి విడతలో ఇంటి స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షలు, రెండో విడతలో స్థలం లేని వారికి స్థలమిచ్చి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని అందించాలని నిర్ణయించారు.

కమిటీలు ఇంకెప్పుడు?

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలుచేసేందుకు కమిటీలను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ఉమ్మడి జిల్లాలో ఈ ప్రక్రియ ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారింది. సంక్రాంతిలోపు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి సుధాకర్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై అర్హుల కోసం అధికారులు చేపట్టిన సర్వే ఇంకా పూర్తి కాలేదు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన కోసం ప్రారంభించిన సర్వే జిల్లాలో ఇంకా కొనసాగుతోంది. సర్వే పూర్తయిన తరువాత ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక చేయాల్సి ఉంటుంది. గ్రామాలు, మున్సిపాలిటీల్లో లబ్ధిదారుల ఎంపికను ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టాలని దాదాపు మూడు నెలల క్రితం ప్రభుత్వం నిర్ణయించింది. సర్కార్ సూచనల మేరకు కమిటీ సభ్యులను ఎంపిక చేసి ఆయా జిల్లాల కలెక్టర్‌ల ద్వారా జిల్లా ఇన్‌చార్జి మంత్రికి ప్రతిపాదనలు పంపించాల్సి ఉంటుంది. దానికి మంత్రి ఆమోదం తెలుపుతారు. అయితే దాదాపు మూడు నెలలుగా ప్రతిపాదనల కోసం కమిటీల ఎంపిక కొనసాగుతూనే ఉంది. ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.

ఇసుక తరలింపులో ఇష్టారాజ్యం

» అనుమతి వేరేచోట.. డంప్ మరోచోట

» పోలీసులను తప్పుదోవ పట్టిస్తున్న కాంట్రాక్టర్



తాండూరు మండలం సాయిపూర్ ప్రాంతంలో ఓ ఇంటి నిర్మాణం వద్ద ఇసుక డంపింగ్

తాండూరు రూరల్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నుంచి అనుమతి పొంది.. ఇసుకను ఇష్టారాజ్యంగా తరలించి అనుమతులు ఉన్నచోట డంప్ చేయాల్సి ఉండగా.. కొందరు కాంట్రాక్టర్లు ఇళ్ల నిర్మాణాల వద్ద డంప్ చేసి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. పర్మిట్ తీసుకొని ఇష్టారీతిన వ్యాపారం సాగిస్తున్నారు. తాండూరు మండల పరిధిలోని కాగ్నా నది నుంచి బంట్వారం మండలం బొపునారంలో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి ఓ కాంట్రాక్టర్ ఈనెల 10, 15, 16వ తేదీల్లో ఇసుక తరలించేందుకు తాండూరు తహసీల్దార్ ద్వారా రోజుకు పది ట్రిప్పుల లెక్కన 30 ట్రాక్టర్ల ఇసుక తరలించేందుకు అనుమతులు పొందారు. అయితే, కాగ్నా నది నుంచి ఇసుకను తీసుకెళుతున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పర్యవేక్షించకపోవడంతో బొపునారంలో సీసీ రోడ్డు పనులు జరుగుతున్న ప్రదేశంలో ఇసుకను వేయాల్సి ఉండగా.. తాండూరు పట్టణ పరిధిలోని ఓ ఇంటి నిర్మాణం ఎదుట డంప్ చేశారు. తాండూరు పట్టణ పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నప్పటికీ పోలీసుల కళ్లుగప్పి తరలిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, టాస్క్‌ఫోర్స్, మైన్స్, రెవెన్యూ, పోలీసు అధికారులు అక్రమ ఇసుక తరలింపును కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టాలని, ట్రాక్టర్లను పరిశీలించి అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

మా వాహనానికే దారివ్వరా?

అధికార పార్టీ నాయకుల హంగామా!

పరిగి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మా వాహనానికే దారివ్వరా? అంటూ అధికార పార్టీ నాయకులు నడిరోడ్డుపై హంగామా సృష్టించారు. సముదాయించేందుకు యత్నించిన వారిపై చిర్రుబుర్రుమన్నారు. ఆనక వారిని బూతులు తిట్టారు. వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా దోమ పీఏసీఎస్ చైర్మన్ ఎ.యాదవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శాంతకుమార్‌లు కారులో గురువారం సాయంత్రం పరిగి శివారులోని రోడ్డుపై వెళుతున్నారు. ఈక్రమంలో అదే రోడ్డుపై వెళుతున్న వాహనాలు కారుకు సైడ్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో వారు కారును నడిరోడ్డుపై నిలిపి కోపంతో బయటకు వచ్చారు. తమ వాహనానికే సైడ్ ఇవ్వరా? అంటూ రెచ్చిపోయారు. పాల ట్యాంకర్, ఆర్టీసీ బస్సు డ్రైవర్, ఇతర వాహనదారులపై విరుచుకుపడ్డారు. మా కారుకే సైడ్ ఇవ్వరా? ఎవరు వస్తారో రానివ్వు అంటూ ఊగిపోయారు. ఈక్రమంలో రోడ్డుకు రెండు వైపులా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌జామ్ అయ్యింది. అయినా వారు ఏమాత్రం బాధ్యత, భయం లేకుండా రోడ్డు పైనే కారును నిలుపుతాం.. ఏం పీక్కుంటారో.. పీక్కోండని బూతుపురాణం మొదలెట్టారు. ఈ క్రమంలో అక్కడున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనదారులతో పాటు ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఈ తతంగం అంతా కొందరు సెల్‌ఫోన్లలో చిత్రీకరించగా.. సోషల్ మీడియాలో వైరలైంది. ఆ నాయకుల వ్యవహార శైలి చూసి కొందరు ఇదేంటి! అధికార పార్టీ నాయకులైతే మాత్రం ఇలానే చేస్తారా అని విస్మయం వ్యక్తం చేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

పరిగి,జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరమని పరిగి డీఎస్పీ నేతి శ్రీనివాస్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పరిగిలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్లోబల్ కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పరిగి ఎంపీఐ వీరేంద్రనాయక్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ సంతోష్, కళాశాల ప్రిన్సిపాల్ ముజీబ్ పాల్గొన్నారు.

ఏకేఆర్ స్టడీసర్కిల్ సేవలు అభినందనీయం

» మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి

వికారాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతంలో ఏకేఆర్ స్టడీ సర్కిల్ సేవలు అభినందనీయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సెక్రటేరియట్‌లో ఏకేఆర్ స్టడీ సర్కిల్ 2025 డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇటీవల ప్రకటించిన డీఎస్సీ, కానిస్టేబుల్, గ్రూప్ 4, గురుకుల పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఏకేఆర్ స్టడీ సర్కిల్ అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.

కీసర ఆర్డీవోగా వెంకట ఉపేందర్‌రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర డివిజన్ ఆర్డీవోగా వెంకట ఉపేందర్‌రెడ్డి తిరిగి బదిలీపై రావడం అధికారవర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. వెంకట ఉపేందర్‌రెడ్డి బదిలీ అయిన రెండు నెలల్లోనే తిరిగి అదే స్థానంలోకి రావడం.. తెరవెనుక ప్రభుత్వంలో కీలక నేతకు అత్యంత సన్నిహితుడు చక్రం తిప్పినట్లు అధికారవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. 2024 అక్టోబరు 28న వెంకట ఉపేందర్‌రెడ్డి కీసర డివిజన్ నుంచి సిరిసిల్లకు బదిలీపై వెళ్లారు. మేడ్చల్ జిల్లా భూసేకరణ విభాగం అధికారి సైదులు కీసర డివిజన్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు. తిరిగి సైదులును సిరిసిల్లకు బదిలీ చేయగా, సిరిసిల్ల నుంచి వెంకట ఉపేందర్‌రెడ్డి కీసరకు బదిలీపై వచ్చారు. దీనివెనుక ప్రభుత్వంలోని ఓ కీలక నేతకు అత్యంత సన్నిహితుడు చక్రం తిప్పినట్లు ప్రచారం జరుగుతోంది. రెండు నెలల్లోనే తనను బదిలీ చేయడంపై కీసర ఆర్డీవో సైదులు తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు కూడా కిమ్మనకుండా ఉండటం గమనార్హం. వెంకట ఉపేందర్‌రెడ్డి గతంలో కీసర తహసీల్దార్‌గా కూడా పనిచేశారు.

మాట తప్పిన సీఎం..

» మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

వికారాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రేవంత్‌రెడ్డిని చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుందని, ఇచ్చిన మాట తప్పిన సీఎం అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి తాను సీఎంగా ఉన్నంత కాలం సినిమాలకు ఎక్స్‌ట్రా ప్రివిలేజెస్ ఉండవని.. టికెట్ రేట్లు పెంచమని ప్రకటించి నెలరోజులు కూడా కాక ముందే మాట మార్చేశాడని అన్నారు. రెండు రెండే దొందు దొందే అన్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి కూడా బెనిఫిట్ షోలు, అడిషనల్ షోలు ఉండవని, టికెట్ రేట్లు పెంచమని అసెంబ్లీలోనే ప్రకటించిన మాటలను గాలికొదిలేసి తాజాగా తెలంగాణలో గేమ్‌ఛేంజర్ సినిమాకి టికెట్ రేట్లు పెంచుతూ అడిషనల్ షోలకు పర్మిషన్ ఇస్తూ జీవో జారీ చేయడం ఏంటని, మాట నిలబెట్టుకోలేని తనానికి ఇది నిదర్శనమన్నారు. ప్రజాక్షేమం దృష్ట్యా బెనిఫిట్ షోలు ఉండవని తేల్చిచెప్పిన సీఎం, మంత్రి ఆరు షోలకు అనుమతి ఇస్తూ జీవో ఇవ్వటం వెనుక ప్రజాశ్రేయస్సుకి మించి ఇంకే ఉందో వారే సమాధానం చెప్పి తీరాలన్నారు.

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో వైకుంఠ ద్వార దర్శనం చేసుకునేందుకు భక్తులు పోటెత్తారు.


కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామికి పూజలు నిర్వహిస్తున్న పురోహితులు


మూడుచింతలపల్లి: ఉద్దమర్రిలో కుటుంబసభ్యులతో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ పూజలు


వికారాబాద్: ఆలంపల్లిలో స్వామి వారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్


తాండూరు రూరల్: దస్తగిరిపేట్ ఆలయంలో క్యూలైన్‌లో ఉత్తర ద్వారం వద్ద వేచి ఉన్న భక్తులు


శామీర్‌పేట్: రత్నాలయంలో ఉత్తర ద్వార దర్శనానికి విచ్చేసిన భక్తులు


కీసర: చీర్యాల్‌లో సుదర్శన యాగం


మేడ్చల్: ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లోని రంగనాథస్వామి దేవాలయంలో భక్తుల రద్దీ


కీసర: కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరుని సేవలో రాష్ట్ర పర్యాటక శాఖ కమిషనర్ వేంకటేశ్వర్లు

రంగనాథస్వామి ఆలయ కమిటీ చైర్‌పర్సన్‌గా నర్రి మంజులశ్రీశైలం


ఆలయ కమిటీ చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న నర్రి మంజులశ్రీశైలం

ఘట్‌కేసర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్‌లో గల శ్రీవేంకటేశ్వర స్వామి, రంగనాథ ఆలయ కమిటీ నూతన చైర్‌పర్సన్‌గా నర్రి మంజులశ్రీశైలం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీ చైర్‌పర్సన్‌తోపాటు ధర్మకర్తలతో ప్రమాణస్వీకారం చేయించారు. చైర్‌పర్సన్‌గా నర్రి మంజులశ్రీశైలం, ధర్మకర్తలుగా నల్లరాళ్ల శ్రీలత సత్యనారాయణరెడ్డి, పోలగోని శ్రీకాంత్‌గౌడ్, నునావత్ నాగార్జున, పత్తెపు పోశెట్టి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని నూతన కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పశువులపాక కబ్జాకు యత్నం

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కొందరు రియల్‌వ్యాపారులు తమ పశువులపాకలను తొలగించి కబ్జాకు యత్నిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కాచవానిసింగారం, ముత్వేల్లిగూడకు చెందిన రైతులు బుర్ర నర్సింహా, మట్ట విష్ణుగౌడ్, శ్రీనివాస్, బుర్ర రంగయ్య, కిష్టయ్య, శంకరయ్య, అందె శ్రీనివాస్, పాండురంగం, లఖన్, రాజులు శుక్రవారం ఆందోళనకు దిగారు. తమ భూమి జోలికి వస్తే ఊరుకునేది లేదని బాధితులు హెచ్చరించారు. అనంతరం తమ భూమిని చదును చేసిన వారిపై మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

కొడంగల్ రూరల్/దోమ/బషీరాబాద్/మోమిన్‌పేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దోమ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీవో మహేశ్‌బాబు, ఎంఈవో వెంకట్ ఆకస్మికంగా సందర్శించారు. బషీరాబాద్‌లోని మోడల్ స్కూల్‌ను ఎంపీడీవో విజయ్‌కుమార్ సందర్శించారు. మోమిన్‌పేట్ మండలంలోని చంద్రయాన్‌పల్లిలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ మనోహరచక్రవర్తి తనిఖీ చేశారు.

'రాష్ట్రంలో అనుముల రాజ్యాంగం'

వికారాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి బదులు అనుముల రేవంత్‌రెడ్డి రాసిన రాజ్యాంగం నడుస్తున్నట్లుగా ఉందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ ఒక ప్రకటనలో విమర్శించారు. వార్డు మెంబర్‌గా కూడా లేని వాళ్ల అన్న తిరుపతి రెడ్డికి ఒక ముఖ్యమంత్రి లాగనో లేదా ప్రధాన మంత్రి లాగనో ప్రొటోకాల్ కల్పించడం దురదృష్టకరమన్నారు. ప్రజల చేత ఎన్నికైన ప్రజా ప్రతినిధులను పక్కన పెట్టి తిరుపతిరెడ్డి, సీఎంఆర్ఎఫ్ ఇవ్వడం శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం చాలా బాధాకరమన్నారు. దీనికి అధికారులు సైతంవంత పాడడం అంతకంటే దురదృష్టకరమన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని తెలిపారు.

పీఎస్‌బీ కిట్లను వినియోగించుకోవాలి

తాండూరు రూరల్, జనవరి 10, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రస్తుతం రబీ సీజన్‌లో వరినాట్లు వేసే రైతులు వారి పంట పొలంలో పీఎస్‌బీ(పాస్ఫరస్ సలిబులైసింగ్ బ్యాక్టీరియా) కిట్లను వాడాలని తాండూరు మండల వ్యవసాయాధికారి కొమరయ్య పేర్కొన్నారు. తాండూరు మండలం అంతారం రైతు వేదికలో రైతులకు పీఎస్‌బీ కిట్లను పంపిణీ చేశారు. పత్తిపంటలో కాంప్లెక్స్ డీఏపీ ఎరువులకు బదులు పీఎస్‌బీ కిట్లు భాస్వరాన్ని కరిగిస్తాయని, దీనివల్ల కాంప్లెక్స్ ఎరువులను తగ్గించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, రైతులు సుభాన్‌రెడ్డి, ఎల్లప్ప పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు


పూడూరు: ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

కీసర, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి ముందే వచ్చిందా అన్నట్లుగా వివిధ పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు అంబురాన్నంటాయి. మండలంలోని రాంపల్లి దాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఆట, పాటలతో సందడి చేశారు. క్విజ్‌పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు.

దుద్యాల/బొంరాస్‌పేట్: దుద్యాల మండల కేంద్రంలోని నేతాజీ విద్యానికేతన్ పాఠశాలలో, బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్‌యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాండూరు: తాండూరు శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులు రంగురంగుల రంగవళిలు, ఆట పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, కౌన్సిలర్ సంగీతా ఠాకూర్ పాల్గొన్నారు. అదేవిధంగా కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో విద్యార్థులు బసవన్నల వేషధారణలో ఆకట్టుకున్నారు. విద్యార్థులు నృత్యాలను చేశారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్‌లు ప్రశాంత్, సతీష్ పాల్గొన్నారు.

తాండూరు రూరల్: గౌతాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. బాలురు హరిదాసు వేషాధరణలో అలరించారు. విద్యార్థుల ముగ్గులను ఉపాధ్యాయులు పరిశీలించారు.

పరిగి: మిట్టకోడూరు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు సంక్రాంతి సంబురాలు జరుపుకున్నారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పతంగి పోటీలను నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. హెచ్ఎం ఎండీ ఉస్మాన్‌అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడ్చల్ టౌన్: మండలంలోని బచ్పన్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి పాఠశాలలో ముగ్గులు వేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సుధీర్‌కుమార్ బహుమతులు అందజేశారు.

పూడూరు: మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎంఈవో సాయిరెడ్డి హాజరై ప్రధానోపాధ్యాయుడు అంజిలయ్యతో కలిసి ముగ్గులను పరిశీలించారు. ఉపాధ్యాయులు సంతోషమ్మ, మాణిక్యచారి, పుష్పలత, లక్ష్మి, నిఖిల, అస్మాబేగం, మాధవరెడ్డి, శివకుమార్, శివయ్య పాల్గొన్నారు.

విద్యాసంస్థల నిర్మాణానికి స్థల పరిశీలన


తుంకిమెట్లలో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బొంరాస్‌పేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో బొంరాస్‌పేట్‌లో విద్యాసంస్థల నిర్మాణానికి అధికారులు సమాయత్తమయ్యారు. బొంరాస్‌పేట్‌లో శుక్రవారం జూనియర్ కళాశాల, బురాన్‌పూర్‌లో గురుకుల పాఠశాల నిర్మాణానికి అధికారులు స్థలాలను పరిశీలించారు. ఈఈ డబ్ల్యూఎస్ ఎస్ఈ షఫీ తుంకిమెట్ల సమీపంలో జూనియర్ కళాశాల కోసం స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదే విధంగా బురాన్‌పూర్‌లో గురుకుల పాఠశాల కోసం స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లికార్జున్, శేఖర్, అధికారులు రాంకుమార్, రాజు, సర్వేయర్ మహేశ్ ఉన్నారు.

9,197 ఎకరాల్లో యాసంగి సాగు


ఉల్లిపంటను పరిశీలిస్తున్న ఏడీ రుద్రమూర్తి

తాండూరు రూరల్, జనవరి 10, (ఆంధ్రజ్యోతి): తాండూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో ప్రస్తుతం రబీలో 9,197 ఎకరాల్లో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేస్తున్నారని తాండూరు వ్యవసాయ శాఖ ఏడీ రుద్రమూర్తి తెలిపారు. సంకిరెడ్డిపల్లిలో శుక్రవారం ప్రస్తుతం వేసిన ఉల్లిపంటను పరిశీలించారు.

క్రీడల్లో రాణించాలి

చౌడాపూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): యువకులు క్రీడల్లో రాణించాలని పంచాయతీ కార్యదర్శి రాజారెడ్డి అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండలంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాము, ముబీన్, నజీర్, వినయ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

తాండూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మంచి ర్యాంకులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని గంగా అరుణ ఫౌండేషన్ డైరెక్టర్ రాంప్రసాద్ చెప్పారు. శుక్రవారం తాండూరు తెలంగాణ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు నిర్వహించిన ఫేర్‌వెల్ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. పాఠశాలకు, కళాశాలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జానకిరామ్, ప్రిన్సిపాల్ ప్రవీణ రెడ్డి, స్కూల్ వెల్విషర్స్ కేవీఎం వెంకట్, సురేష్ పాల్గొన్నారు.

బీజేపీ మేడ్చల్ మండల అధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్

మేడ్చల్ టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్ మండలం బీజేపీ అధ్యక్షునిగా రావల్‌కోల్ గ్రామానికి చెందిన శ్రీశైలం యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పులువురు బీజేపీ నాయకులు శ్రీశైలంను కలిసి సన్మానించారు. తనకు మండల అధ్యక్షుని బాధ్యతలు అప్పగించిన మేడ్చల్ మాల్కాజిగిరి రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌దాస్‌లు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

క్యాలెండర్ ఆవిష్కరణ

దోమ: దోమ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వాసురాం ఆధ్వర్యంలో ఎంపీడీవో మహేశ్‌బాబు, తహసీల్దార్ పురుషోత్తం, ఎంఈవో వెంకట్, హెచ్ఎం ఆంజనేయులు శుక్రవారం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముత్యప్ప, మండల ప్రధాన కార్యదర్శి కె.జంగయ్య పాల్గొన్నారు.

మోమిన్‌పేట్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శుక్రవారం పీఆర్‌టీయూ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను తహసీల్దార్ మనోహరచక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈవో మల్లేశంలతో కలిసి మండల అధ్యక్షుడు అరుణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌరిశంకర్ పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి చేతుల మీదుగా తపస్ సంఘం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ సంఘం నాయకులు వెంకటేశ్, ఎంఈవో హరిలాల్, మల్లయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బొంరాస్‌పేట్: బొట్లవానితండా గ్రామపంచాయతీ పరిధిలోని తిరుమలకుచ్చ తండాకు చెందిన కవితాబాయికి శుక్రవారం మాజీ వైస్ఎంపీపీ దేశ్యానాయక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేగ్యానాయక్, గోపాల్‌నాయక్, రెడ్యానాయక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా యువజన ఉత్సవాలు

కొడంగల్: స్వామివివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కొడంగల్‌లో యువజన ఉత్సవాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. దాదాపు 500 మంది విద్యార్థులతో ఏబీవీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ హరీశ్‌రావు ఆధ్వర్యంలో స్వామివివేకానంద జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూరారం, రాకేశ్ పాల్గొన్నారు.

సినిమా పోస్టర్ ఆవిష్కరణ

తాండూరు రూరల్: శివశంభో సినిమా పోస్టర్‌ను శ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ మహాస్వామి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని బిజ్వార్‌లో వెలిసిన అంబాత్రేయ క్షేత్ర వ్యవస్థాపకులు, సనాతనధర్మ స్వరూపస్వరూప శ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ మహాస్వామిని సందర్శించారు. మండలానికి చెందిన దర్శకుడు నర్సింగ్, రచయిత దేరవేటితోపాటు పలువురు ఆదిత్య పరాశ్రీ చేతుల మీదుగా శివశంభో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నటీనటులు వేణు, బేబీ రిషిత, రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

బషీరాబాద్: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల(బాలికలు) విద్యార్థులు శుక్రవారం బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఎస్ఐ శంకర్ పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, రిసెప్షన్, స్టేషన్‌రైటర్, టెలికాన్ఫరెన్స్, ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూం, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు, వివిధ రకాల బందోబస్తు, గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాగ్ స్క్వాడ్‌ల పనితీరుపై క్లుప్తంగా వివరించారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

పరిగి: యువత అనుకున్న లక్ష్యం నేరవేరాలంటే స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ పి.భాస్కరయోగి అన్నారు. వివేకానంత జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పరిగిలోని శ్రీసాయి కళాశాలలో వివేకానందుడి జీవితంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీశైలం, రాఘవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

పరిగి తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

దోమ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ ఆనంద్‌రావు అవినీతికి పాల్పడి వేరే వ్యక్తులకు పట్టా చేశారని సీపీఎం నాయకులు ఆరోపిస్తూ శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దోమ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు హెచ్.సత్తయ్య, పి.రఘురాం మాట్లాడుతూ దుద్యాల మండల తహసీల్దార్‌గా 2024 సెప్టెంబరులో ఆనంద్‌రావు పనిచేసినప్పుడు గౌరారం గ్రామానికి చెందిన బోయిని అశోక్‌కు చెందిన 57/2 సర్వే నెంబరులో ఎకరా 13 గుంటల భూమిని వేరే వ్యక్తులకు పట్టాచేశారని తెలిపారు. ఆనంద్‌రావును విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.

క్షేత్రస్థాయిలో పటిష్టంగా బీజేపీ

వికారాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీ క్షేత్రస్థాయిలో పటిష్టమవుతుందని దిశ కమిటీ సభ్యుడు వడ్లనందు పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో ఆయా మండలాలకు, పట్టణ అధ్యక్షురాలిలా ఎన్నికైన నాయకులను కలిసి సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. నూతనంగా ఎన్నికైన శివరాజ్‌గౌడ్, ఆశిరెడ్డి, రామేశ్వర్ రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, శరణ రెడ్డి, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

ఆయకట్టు సాగు తైబందు ఖరారు

దోమ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): దోమ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఉదనరావుపల్లి సమీపంలోని దోమ పెద్ద చెరువు నీటిని ఆయకట్టు సాగు నిమిత్తం శుక్రవారం తైబందు ఖరారు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు స్థానిక మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ కేశవులు, సుదర్శన్ ఆయకట్టుదారుల సమక్షంలో సాగు విస్తీర్ణం తదిరత విషయాలను చర్చించారు.

క్రైం కార్నర్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

పూడూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటనలు పూడూరు, మేడ్చల్ పరిధిలో చోటుచేసుకున్నాయి. లారీ ఢీకొని యువకుడు దుర్మరణం చెందిన ఘటన పూడూరు మండలంలోని మిర్జాపూర్ గేటు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ మధుసూదనరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దుద్యాల మండలం హిర్లపల్లి, మైసమ్మగడ్డ తండాకు చెందిన పాతలావాత్ సురేష్(22) ఓ ఆస్పత్రిలో పని చేస్తున్నాడు. మన్నెగూడ వైపు బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ సురేష్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యులఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి ఆరు నెలల పాప ఉంది. మరో ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల్ల వీరేడ్డిపల్లికి చెందిన శ్రీశైలం(29) గురువారం రాత్రి మండలంలోని డబీల్‌పూర్ గ్రామ రైల్వే గేటు సమీపంలో బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. దీంతో తీవ్రగాయాలు కాగా అతను అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాగారంలో రెండిళ్లు దగ్ధం


దగ్ధమైన ఇంటిని పరిశీలిస్తున్న పీఏసీఎస్ చైర్మన్

ధారూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు రెండు ఇళ్లకు నిప్పంటుకుని దగ్ధమయ్యాయి. ఈ ఘటన మండలంలోని నాగారంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మున్నూర్ అశోక్, పాల్గుణలు అన్నదమ్ములు. వీరిద్దరూ ఒకే ఇంట్లో వేర్వేరుగా కాపురం చేస్తున్నారు. కాగా వీరు ఇళ్లకు తాళాలు వేసి పొలం పనులకు వెళ్లిన తర్వాత అగ్ని ప్రమాదం సంభవించింది. ముందుగా అశోక్ ఇంటికి నిప్పంటుకుని పాల్గుణ ఇంటికి మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో అశోక్ ఇళ్లు పూర్తిగా దగ్ధమై దాదాపు రూ.3లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఇంట్లో ఉన్న పది క్వింటాళ్ల పత్తి, రూ.50వేలు నగదు, దుస్తులు, బియ్యం, బీరువాలో ఉన్న విలువైన వస్తువులు పూర్తి దగ్ధమయ్యాయి. అదేవిధంగా పాల్గుణ ఇంటికి మంటలు వ్యాపించి బియ్యం, జొన్న బస్తాలు, యూరియాబస్తాలు, ఇతర సామగ్రి దగ్ధమయ్యాయి. పంచాయతీ నీటి ట్యాంకర్‌తో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. బాధితులను ధారూరు పీఏసీఎస్ చైర్మన్ వై.సత్యనారాయణ రెడ్డి పరామర్శించారు.

చైనా మాంజాతో వ్యక్తికి గాయాలు

కీసర, జనవరి 10(ఆంధ్రజ్యోతి): నిషేధిత చైనామాంజా వల్ల వ్యక్తికి గాయాలైన ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భోగారం గ్రామం శ్రీకాంత్ అనే వ్యక్తి శుక్రవారం తన వ్యవసాయ పొలంలోకి వెళ్తున్నాడు. ఈక్రమంలో తన వ్యవసాయ పొలం పక్కనే ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలో శుక్రవారం సంక్రాంతి సంబురాల్లో చైనా మాంజాతో విద్యార్థులు పతంగులు ఎగురవేశారు. ఈ క్రమంలో శ్రీకాంత్ బైక్‌పై వెళ్తుండగా చైనా మాంజా శ్రీకాంత్ ముక్కుకు తగలడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. అతన్ని కీసరలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. సదరు విద్యాసంస్థపై శ్రీకాంత్ కీసర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

ఆర్టీసీ బస్సులో చోరీ

పూడూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో చోరీ జరిగింది. ఈ ఘటన పూడూరు మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పరిగి నుంచి హైదరాబాద్ వెళుతున్న ఆర్టీసీ బస్సులో శుక్రవారం ఓ మహిళ వద్ద నుంచి రూ.16వేల నగదును గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. ప్రయాణిస్తున్న బస్సులోనే డబ్బులు చోరీ కావడంతో పోలీసులకు సమాచారం అందించారు. బస్సును చెన్‌గోముల్ పోలీసుస్టేషన్ వద్ద బస్సును ఆపి పోలీసులు తనిఖీ చేశారు. కానీ చోరీ డబ్బులు లభించలేదని ప్రయాణికులు పేర్కొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమానా

తాండూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన మైనర్లకు, వాహన యజమానులకు భారీ జరిమానాను అసిస్టెంట్ కలెక్టర్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఉమాహారతి విధించారు. శుక్రవారం ఆమె ముందు పోలీసులు డ్రంకెన్ డ్రైవ్, వాహనాలు నడిపిన మైనర్‌లకు సంబంధించిన యజమానులను హాజరుపరిచారు. పట్టణంలో 15 మంది విద్యార్థులు (మైనర్‌లు) డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డారని సీఐ సంతోష్‌కుమార్ తెలిపారు. మైనర్లతో పాటు యజమానులకు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున జరిమానా విధించారని మరో 13 మందికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున జరిమానా విధించారని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన గుండప్ప, కరన్‌కోట్ గ్రామానికి చెందిన ఎల్లప్పలకు ఒక రోజు జైలు శిక్ష, రూ.1000 జరిమానను విధించినట్లు సీఐ చెప్పారు.

ఘట్‌కేసర్ రూరల్: మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురికి జరిమానాతో పాటు ముగ్గురికి ట్రాఫిక్ విధులు నిర్వహించాలని న్యాయస్థానం తీర్పునిచ్చినట్లు ఘట్‌కేసర్ ట్రాఫిక్ సీఐ రవీందర్ తెలిపారు. మరో ముగ్గురికి రెండురోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పుఇచ్చినట్లు తెలిపారు. దీంతో సదరు ముగ్గురు వ్యక్తులు వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి యంనంపేట్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహించినట్లు తెలిపారు.

పండక్కి ఊరెళ్తే జాగ్రత్త!

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగకు ఊర్లకు వెళ్లేవారు పోలీసుల సలహాలు, సూచనలు పాటించాలని మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి తెలిపారు. ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం దొంగతనాల నివారణకు సూచనలు చేస్తూ ఆటోపై ఫ్లెక్సీ ఏర్పాటు చేసి వాయిస్ రికార్డుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ పరుశురాం, డీఐ శ్రీనివాస్, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్/దౌల్తాబాద్: సంక్రాంతి పండగకు ఊరేళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ ఎస్ఐ లు అబ్దుల్ రవూఫ్, రవిగౌడ్ అన్నారు. శుక్రవారం వారు వేర్వేరుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంటి భద్రత, దొంగతనాల నివారణ గురించి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): అంకుశాపూర్‌లోని జగద్గిరిగుట్ట ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025-2026 విద్యాసంవత్సరానికి ఉమ్మడి ప్రవేశాలు ఉంటాయని ప్రిన్సిపాల్ జూపల్లి రేణుక శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 5, 6, 7, 8, 9 తరగతులల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలతో పటు, ఆధార్‌కార్డు, ఫొటోలతో మీసేవా కేంద్రంలో రూ.100 రుసుము చెల్లించి ఫిబ్రవరి 1లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశపరీక్ష ఫిబ్రవరి 23న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఉంటుందని తెలిపారు.